**S-11-A**

# మధ్యంతర పరీక్షలు (2018 - 19)

## జనరల్ సైన్స్

(తెలుగు మాధ్యమం)

**పార్టు - ఎ & బి**

తరగతి : 7 (గరిష్ఠ మార్కులు: 80) సమయం: 2.45 గం॥

**విద్యార్థులకు సూచనలు :**

1. ఈ ప్రశ్నాపత్రంలో (పార్ట్ ఎ , బి) అనే రెండు విభాగాలుంటాయి.
2. పార్టు - ఎ మూడు సెక్షన్లుగా విభజింపబడి ఉన్నది. పార్టు-ఎ లోని ప్రశ్నలకు జవాబులను జవాబు పత్రంలోను, పార్ట్ - బి జవాబులన్నీ అదే బిట్ ప్రశ్నాపత్రంలోను వ్రాయవలసి ఉంటుంది.
3. 15ని.లు సమయం ప్రశ్నాపత్రం క్షుణ్ణంగా చదవడానికి, మిగిలిన 2.30ని గంటల సమయం జవాబులు రాయడానికి ఇవ్వబడినది.
4. ప్రశ్నలన్నింటికి జవాబులను వ్రాయండి. సెక్షన్ - IIIలోని ప్రశ్నలకు మాత్రమే అంతర్గత Choice ఉన్నది.

మార్కులు : 60 **పార్టు - ఎ** సమయం: 2 గం॥

### సెక్షన్ - I

సూచనలు : 1. ప్రశ్నలకు 2-3 వాక్యాలలో జవాబులు వ్రాయండి. $4 \times 2 = 8$ మా ॥

2. ప్రతి ప్రశ్నకు 2 మార్కులు

1. ఆహారంలో అంశాలన్నింటినీ కలిగి ఉన్న ఆహారపదార్థాల జాబితాను వ్రాయండి. ఆహారంలోని అంశాలన్నింటినీ తగిన పాళ్ళలో కలిగి ఉన్న ఆహారాన్ని ఏమని అంటారు ?
2. అంగోరా మేక, ఒంటె ఉన్నిలకు భేదాలను వ్రాయండి.
3. తెల్లని బట్టలపై ఏర్పడిన పసుపు మరకలు సబ్బుతో ఉతకగానే ఎర్రగా మారాయి. ఎందువలన?
4. శీతాకాలంలో ఎటువంటి దుస్తులను ధరించడానికి నీవు ఇష్టపడతావు ? ఈ దుస్తులు ఏ దారంతో తయారుచేస్తారు ? చలికాలంలో ఎందుకు ఈ దుస్తులను ధరించడానికి ఎంపిక చేసుకుంటావు ?

### సెక్షన్ - II

సూచనలు : 1. ప్రశ్నలన్నింటికి జవాబులు వ్రాయండి. $5 \times 4 = 20$ మా ॥

2. ప్రతి ప్రశ్నకు 4 మార్కులు.

5. నీరు ఏ విధంగా మన శరీరానికి ఉపయోగకరమో వివరించండి.
6. ఆమ్ల, క్షార, తటస్థ ద్రావణాలు మూడు పరీక్ష నాళికలలో మీకు ఇవ్వబడినవి. మరియు ఎరుపు లిట్మస్ కాగితం ఇవ్వబడినది. మూడు ద్రావణాలనూ ఏ విదంగా కనుగొంటావు ?

**P.T.O**

7. a) ఒక వస్తువు భ్రమణ చలనంలో ఉన్నది అని ఎట్లు చెప్పగలవు ?

b) జాన్ ఒక రాయికి దారమును కట్టి చేతితో గుండ్రంగా తిప్పుతున్నాడు. రాయి ఏ చలనములో ఉన్నది ?

8. a) శరీర ఉష్ణోగ్రతను కొలవడానికి ముందుగా జ్వరమానిని చేతిలో విదల్చుతాము ఎందుకు?

b) జ్వరమానిని ఉపయోగించునప్పుడు తీసుకోవలసిన ఇతర జాగ్రత్తలను వ్రాయండి.

9. కకూన్లను స్టిఫ్లింగ్ (Stiffling) చేయకపోయినట్లయితే ఏం జరుగుతుంది ?

## సెక్షన్ - III

గమనిక : 1. ప్రశ్నలన్నింటికీ జవాబులివ్వండి. $4 \times 8 = 32$ మా ॥

2. ప్రతి ప్రశ్నకు 8 మార్కులు

10. మధ్యాహ్న భోజనంలో నీవు తినే ఆహారపదార్థముల జాబితా వ్రాయండి. ఒక్కొక్క ఆహార పదార్థంలో గల అంశాలను పేర్కొనండి.

(లేదా)

ఊలు మరియు సిల్కు తయారీలో గల ఏవైనా ఆరు భేదాలను వ్రాయండి. ఊలు మరియు సిల్కు పోగులలో ఉండే ప్రోటీన్ పదార్థాలు ఏవి ?

11. మనకు లభ్యమయ్యే అన్ని కూరగాయలు, పప్పులు, నట్స్‌తో కిచిడీను మీ తల్లి సహాయంతో తయారుచేయండి. కిచిడీను ఏ విధంగా తయారుచేశారో వివరించండి.

(లేదా)

వెనిగర్, నిమ్మరసం, సబ్బునీరు, వంటసోడాలను వేరు వేరు గిన్నెలలో వేయండి. బీట్‌రూట్ ముక్కలను వాటిలో వేయండి. ఏం జరగబోతుందో ఊహించండి. 10 నిముషాలు, 30 నిముషాలు, 60 నిముషాల తరువాత వరుసగా మీ పరిశీలనలను నమోదు చేయండి. ప్రయోగమును చివర ఏమి జరిగింది వ్రాయండి.

12. క్రింద ఇవ్వబడిన టేబుల్స్‌లో మన రోజువారీ జీవితంలో ఉపయోగిస్తున్న ఆమ్లాలు మరియు క్షారాల వివరాలు ఇవ్వబడినవి.

| ఆమ్లము | లభించు పదార్థము |
|---|---|
| సిట్రికామ్లం | నిమ్మ, నారింజపండ్లు |
| మాలికామ్లము | ఆపిల్ పండు |
| లాక్టికామ్లము | పెరుగు, మజ్జిగ |
| యూరికామ్లం | మూత్రము |
| ఎసిటికామ్లం | వెనిగర్ |

| క్షారము | లభించు పదార్థము |
|---|---|
| కాల్షియం హైడ్రాక్సైడ్ | సున్నపు నీరు |
| సోడియం హైడ్రాక్సైడ్ | సబ్బు |
| మెగ్నీషియం హైడ్రాక్సైడ్ | మిల్క్ ఆఫ్ మెగ్నీషియం (ఎంటాసిడ్) |
| అమ్మోనియం హైడ్రాక్సైడ్ | గాజును శుభ్రపరిచేవి |

పై టేబుళ్ళలోని వివరాలను జాగ్రత్తగా చదివి, క్రింది ప్రశ్నలకు జవాబులను వ్రాయండి.

a) కిటికీ తలుపులను శుభ్రపరచు కోలిన్ (Colin) లో ఉండు క్షారము

b) మనకు ఇష్టమైన ఆహారపదార్థము – పులిహోరలో ఉండు ఆమ్లము ఏది ?

c) ఎంటాసిడ్‌గా ఉపయోగించు జెలుసిల్ (Gelusil)లో ఉండు క్షార పదార్థము ఏది ?

d) మన మూత్రము ఆమ్లయుతమా, క్షారయుతమా ?


(లేదా)

క్రింది పటములను పరిశీలించి, ప్రశ్నలకు జవాబులివ్వండి.






(a) తిన్నని రోడ్డు మీద ప్రయాణిస్తున్న కారు



(b) సీలింగ్ ఫాన్‌లో రెక్కల కదలిక



(c) కుట్టుమిషన్‌లో పనిచేస్తున్న సూది కదలిక



(d) గోడ గడియారంలో

i) పై వస్తువులలో మీరు కనుగొన్న చలనాల పేర్లను వ్రాయండి. 4M

(a) ............................ (b) ..................................

(c) ............................ (d) ..................................

ii) పై ఏఏ చలనాలలో చలనము ఒకే దిశలో మరల మరల జరుగుతున్నది ?

iii) ఏ వస్తువు సరళరేఖీయ మార్గంలో చలనంలో ఉన్నది ?

iv) ఏ వస్తువు వక్రరేఖీయ మార్గంలో చలనంలో ఉన్నది ?

v) క్రమచలనంలో ఉన్న వస్తువు క్రింది వానిలో ............ ( )

a) సూది b) లోలకం c) సూది మరియు లోలకం

13. పట్టుపురుగు జీవిత దశలను వివరించు పటం గీయండి. దారాలను తీసేందుకు (Reeling) కు అవసరమైన పట్టుపురుగు దశ ఏది ?

(లేదా)

జ్వరమానిని పటం గీచి, భాగములు గుర్తించండి. జ్వరమానినిలో నొక్కు వలన ఉపయోగం ఏమిటి ?

Regd. No. [ ] **S-11-B** Marks : [ ]

# మధ్యంతర పరీక్షలు (2018 - 19)
## జనరల్ సైన్స్
(తెలుగు మాధ్యమం)
### పార్టు - బి

తరగతి : 7 (గరిష్ఠ మార్కులు: 20) సమయం : 30 ని॥

| విద్యా ప్రమాణాలు | $AS_1$ | | $AS_2$ | | | $AS_3$ | $AS_4$ | $AS_5$ | $AS_6$ | మొత్తం మార్కులు | గ్రేడు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ప్రశ్నల సంఖ్య | 1 2, 5, 7, 10 | 14-25 | 3 | 9 | 26 -27 | 6, 11 | 12, 28, 29, 30, 31 | 13 | 8,4, 32, 33 | – | – |
| కేటాయించిన మార్కులు | 32 | 32 | 08 | 08 | 08 | 12 | 12 | 08 | 08 | 80 | 80 |
| సాధించిన మార్కులు | | | | | | | | | | | |

విద్యార్థి పేరు : ........................................................ క్రమ సంఖ్య : ......................

విద్యార్థులకు సూచనలు :

1. ప్రశ్నలన్నింటికీ జవాబులివ్వండి.
2. ప్రతి ప్రశ్నకు ఒక్క మార్కు. 20 × 1 = 20

14. మలబద్ధకము నివారించే పదార్థము క్రింది వానిలో .......... [ ]
    ఎ) పిండిపదార్థాలు బి) ప్రోటీన్లు
    సి) పీచుపదార్థాలు డి) క్రొవ్వులు

15. దంత క్షీణత నుండి రక్షించుకోవడానికి మనం ప్రతిరోజూ టూత్‌పేస్ట్‌తో పళ్ళు తోముకుంటాం. మనం ఉపయోగించే టూత్‌పేస్ట్ స్వభావం .......... [ ]
    ఎ) ఆమ్లయుతం బి) క్షారయుతము సి) తటస్థము డి) వంటసోడా

16. క్రింది వానిలో సహజ దారము .......... [ ]
    ఎ) సిల్కు బి) ఊలు సి) కాటన్ డి) పైవన్నీ

17. జంతుదారాలు .......... మరియు మొక్కల దారాలు .......... [ ]
    ఎ) సెల్యులోజ్, ప్రోటీన్ బి) విటమిన్, ప్రోటీన్
    సి) ప్రోటీన్, సెల్యులోజ్ డి) ప్రోటీన్, విటమిన్

P.T.O

18. వేగమునకు ప్రమాణాలు ............ [ ]

ఎ) కి.మీ/గం. బి) మీటర్/సెకను సి) సెకను/సెం.మీ. డి). ఎ[redacted]యు బి

19. మైదానంలో ఫుట్‌బాల్ చలనము .......... [ ]

ఎ) వృత్తాకారము బి) స్థానాంతరము

సి) అస్థిరము డి) డోలనము

20. రోజువారీ ఉష్ణోగ్రతను కొలిచే సాధనము క్రింది వానిలో ........ [ ]

ఎ) సిక్స్ గరిష్ట కనిష్ట ఉష్ణమాపకము బి) స్పీడోమీటరు

సి) జ్వరమానిని డి) హైవన్నీ

21. క్రింది వానిని జతపరచండి. [ ]

| I | | II |
|---|---|---|
| a) జ్వరమానిని | ( ) | i) శక్తిస్వరూపము |
| b) మానవ శరీరం సాధారణ ఉష్ణోగ్రత | ( ) | ii) నొక్కు |
| c) ఉష్ణము | ( ) | iii) 100°C |
| d) నీటి మరుగుస్థానము | | iv) 37°C |

ఎ) i, ii, iii, iv బి) iii, iv, ii, i

సి) iv, iii, i, ii డి) ii, iv, i, iii

22. మన రోజువారీ ఆహారంలో పుష్కలంగా ఉండవలసినవి .......... [ ]

ఎ) నీరు, పిండిపదార్థాలు బి) పీచుపదార్థాలు, నీరు

సి) పీచుపదార్థాలు, విటమిన్లు డి) పిండిపదార్థాలు, క్రొవ్వులు

23. పట్టుపురుగుల పెంపకాన్ని ........... అంటారు. [ ]

ఎ) వర్మికల్చర్ బి) ఎపికల్చర్ సి) సెరీకల్చర్ డి) అగ్రికల్చర్

**P.T.O**

24. క్రింది వానిలో తప్పుగా ఉన్న వాక్యము ఏది ? [ ]

a) చక్రము యొక్క చలనము – భ్రమణ చలనము

b) సైకిల్ ఫెడల్ చలనము – భ్రమణ చలనము

c) సైకిల్ మీద వెళుతున్న వ్యక్తి చలనము – భ్రమణ చలనము

d) ఊయల ఊగుతున్న బాలిక చలనము – భ్రమణ చలనము

ఎ) a, b బి) a, c సి) b, d డి) c, d

25. ఒకే సమయంలో స్థానాంతర మరియు భ్రమణ చలనాలను కలిగి ఉన్న వస్తువులు [ ]

a) మైదానంలో దొర్లుతున్న బంతి b) పనిచేయుచున్న మిషన్‌లో సూది

c) డ్రిల్ బిట్ చలనము d) గడియారంలోని లోలకము

ఎ) a, b బి) a, c సి) a, d డి) పైవన్నీ

26. రాము కాశ్మీర్‌కు వెళ్ళాలనుకుంటున్నాడు. అతడు ఎటువంటి వస్త్రాలను లగేజ్‌లో సర్దుకుంటాడు.

ఎ) కాటన్ బి) సిల్క్ సి) ఊలు డి) కాటన్, సిల్కు, ఊలు [ ]

27. క్రింది వానిలో ఆమ్లయుత పదార్థము ........... [ ]

ఎ) నిమ్మరసం బి) వంటసోడా సి) సున్నపునీరు డి) ఎంటాసిడ్

28. ఒక కారు క్రింది విధంగా ప్రయాణిస్తోంది. [ ]

| సమయం (సెకన్లలో) | ప్రయాణించిన దూరం (మీటర్లలో) |
|---|---|
| 0 | 0 |
| 10 | 50 |
| 20 | 90 |
| 30 | 160 |

కారు చలనం ...............

ఎ) క్రమచనలం బి) క్రమరహిత చలనం

సి) వృత్తాకార చలనం డి) రేఖీయ చలనం

29. రవి శరీర ఉష్ణోగ్రత 98.4°F. అలాగే సునీల్ శరీర ఉష్ణోగ్రత 99.4°F గా ఉన్నది. వీరిలో ఎవరు జ్వరంతో బాధపడుతున్నారు ? [ ]

ఎ) సునీల్  బి) రవి  సి) ఇద్దరూ  డి) ఎవరూ కాదు

రవి ప్రయోగశాల ఉష్ణమాపకం ఉపయోగించి కొద్దిరోజులపాటు మధ్యాహ్న భోజన సమయంలో ఉష్ణోగ్రతను రికార్డు చేశాడు. నమోదు చేసిన ఉష్ణోగ్రతల వివరాలు క్రింది విధంగా ఉన్నాయి. ఈ వివరాల ఆధారంగా 30, 31వ ప్రశ్నలకు జవాబివ్వండి.

| రోజు | తేదీ | ఉష్ణోగ్రత |
|---|---|---|
| 1 | 4.4.2018 | 39°C |
| 2 | 5.4.2018 | 40°C |
| 3 | 6.4.2018 | 42°C |
| 4 | 7.4.2018 | 40°C |

30. ఏ రోజులలో ఉష్ణోగ్రతలు అత్యంత తక్కువగా నమోదయ్యాయి ? [ ]

ఎ) 1, 2 రోజులలో  బి) 4వ రోజు

సి) 2, 4 రోజులలో  డి) పైవేవీకావు

31. అన్ని రోజులలో నమోదయిన ఉష్ణోగ్రతలలో అత్యధిక ఉష్ణోగ్రత ఎంత ? [ ]

ఎ) 40°C  బి) 42°C  సి) 39°C  డి) పైవేవీకావు

32. పాఠశాలలో స్టాప్‌వాచ్‌ను ఎక్కడ ఎలా ఉపయోగిస్తాము ? [ ]

ఎ) పాఠశాల గంట  బి) చేతి వాచి

సి) స్కూలు అసెంబ్లీ  డి) పరుగుపందెం

33. జీర్ణవ్యవస్థ సరిగా పనిచేయుట కొరకు క్రింది ఆహారపదార్థాలను తీసుకోకూడదు. [ ]

ఎ) జంక్  బి) ఫైబర్

సి) ప్రోటీన్  డి) నీరు